# భారత రాజ్యాంగం - కొన్ని ముఖ్యమైన కేసులు

1. బెరుబారి కేసులో (1960) సుప్రీం కోర్టు రాజ్యాంగ పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని తీర్పు చెప్పింది.

2. కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగమే అని తీర్పు చెప్పింది.

3. ఎల్ఐసి ఆఫ్ ఇండియా వర్సెస్ కన్జ్యూమర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేసులో సుప్రీంకోర్టు పీఠిక రాజ్యాంగంలో భాగమే అని తీర్పు చెప్పింది.

4. ఎక్సెల్ వేర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు సోషలిజం ప్రాముఖ్యత జాతీయీకరణ మరియు పరిశ్రమలను ప్రభుత్వపరం చేయడంలో ఉందని పేర్కొంది.

5.ఎస్ఆర్ బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు 'లౌకికతత్వం' భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని చెప్పింది.

6. డిఎస్. నకరా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1982) కేసులో సుప్రీం కోర్టు సామ్యవాదరాజ్యం యొక్క ప్రధానలక్ష్యం కార్మికులకు, ఉద్యోగులకు సరైన జీవన ప్రమాణాలను సమకూర్చడమేనని పేర్కొన్నది.

7. రాజస్థాన్ విద్యుత్‌బోర్డు వర్సెస్ మోహన్‌లాల్ (1967) కేసులో సుప్రీంకోర్టు ప్రభుత్వ శాసనం ద్వారా ఏర్పడే సంస్థలన్నీ రాజ్యంగాన్నే పరిగణించబడతాయని చెబుతూ రాజస్థాన్ విద్యుత్‌బోర్డును రాజ్యంలో భాగంగానే గుర్తించినది.

8. సుఖదేవ్‌సింగ్ వర్సెస్ భగత్‌రామ్ (1975) కేసులో సుప్రీంకోర్టు ఒఎన్‌జిసి, ఎల్ఐసి, ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మొదలైన సంస్థలను రాజ్యంలో భాగంగానే గుర్తించినది.

9. అజరుహాసియా వర్సెస్ ఖలీద్‌ముజిబ్ (1981) కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎన్ భగవతి ఇది రాజ్యం యొక్క ఏజన్సీ అనే విషయాన్ని విశదీకరించారు.

10. భికాజి నారాయణ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ (1955) కేసులో సుప్రీం కోర్టు గ్రహణ సిద్ధాంతం (డాక్ట్రైన్ ఆఫ్ ఎకిలిప్స్)ను నిర్వచించినది.

11. దీప్‌చంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (1959) కేసులో సుప్రీంకోర్టు గ్రహణ సిద్ధాంతం రాజ్యాంగం అమలులోకి రాకమునుపు చట్టాలకు మాత్రమే వర్తిస్తుందని తీర్పు చెప్పింది.

12. శ్రీఅంబికా మిల్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ (1974) కేసులో సుప్రీం కోర్టు గ్రహణ సిద్ధాంతం రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత చేసిన చట్టాలకూ వర్తిస్తుందని తీర్పు చెప్పింది.

13. కామేశ్వరి సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (1950) కేసులో సుప్రీం కోర్టు బీహార్‌లో ప్రవేశపెట్టిన భూ సంస్కరణలను రద్దు చేసింది. దీని నుంచి బయటపడడానికి కేంద్ర ప్రభుత్వం 1వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌ను చేర్చినది.

అప్పటి నుంచి భూ సంస్కరణ చట్టాలన్నింటినీ ఈ షెడ్యూల్‌లో చేర్చుతున్నారు.

14. శంకరీప్రసాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1951) కేసులో మొదటి రాజ్యాంగ సవరణను సుప్రీంకోర్టులో సవాలు చేశారు. సుప్రీంకోర్టు 1వ రాజ్యాంగ చెల్లుబాటు అవుతుందని తీర్పు చెప్పింది.

15. బేలాబెనర్జీ వర్సెస్ స్టేట్ ఆఫ్ పశ్చిమబంగ (1954) కేసులోనూ ఆస్తి హక్కుకు సంబంధించినదే. ప్రభుత్వం ప్రజల ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు మార్కెట్ విలువతో కూడిన నష్టపరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.

16. సజ్జన్‌సింగ్ వర్సెస్ రాజస్థాన్ (1964) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణ అధికారానికి సంబంధించిన వివాదాన్ని పరిశీలించినది. ఆస్తి హక్కుకు సంబంధించి చేసిన 17వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగబద్ధమేనని ప్రకటించినది.

17. 1967లో గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎంతో వివాదాన్ని, సంచలనాన్ని సృష్టించింది. 17వ రాజ్యాంగ సవరణను ప్రశ్నిస్తూ గోలక్‌నాథ్ అనే భూస్వామి మరణానంతరం అతని కుటుంబీకులు సుప్రీం కోర్టులో కేసును దాఖలు చేశారు. జస్టిస్ కోకా సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తిగాగల ధర్మాసనం ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమికహక్కులు అత్యంత పవిత్రమైనవని, వాటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని తీర్పుచెప్పింది. రాజ్యాంగ సవరణ కూడా 13వ నిబంధన ప్రకారం చట్ట నిర్వచన పరిధిలోకి వస్తుందని, దానికి విఘాతం కలిగిస్తూ చేసిన రాజ్యాంగ సవరణలు చెల్లవని తీర్పు చెప్పింది.

18. 1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు తీర్పు భారత రాజ్యాంగ చరిత్రలో ముఖ్యమైన కేసుగా నిలిచిపోయినది. ఈ కేసులో జస్టిస్ ఎస్.ఎం.సిక్రి ఆధ్వర్యంలోగల దర్మాసనం

'రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని'' వివరించినది. గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును అధిగమించడానికి పార్లమెంట్ 24వ రాజ్యాంగ సవరణను చేసింది. కేశవానంద భారతి కేసులో 24వ రాజ్యాంగ సవరణ సవాలు చేయబడినది. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పులను పార్లమెంట్ 'రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చకుండా, ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలో ఏ అంశాన్నైనా సవరించే అధికారం కలిగి ఉన్నదని' చెప్పింది. అనగా గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరణ చేసే అధికారం లేదని తీర్పుచెప్పగా, కేశవానంద భారతి కేసులో పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరణ చేసే అధికారం ఉన్నదని తీర్పు చెప్పింది.

కేశవానంద భారతి కేసు తీర్పులో జస్టిస్ సిక్రి రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణాలను కింది విధంగా పేర్కొన్నాడు.

ఎ. రాజ్యాంగ అధిక్యత.

బి. ప్రజాస్వామ్య గణతంత్ర ప్రభుత్వం.

సి. రాజ్యాంగపరంగా లౌకిక స్వభావం.

డి. కార్యనిర్వాహక, శాసననిర్మాణ, న్యాయశాఖల మధ్య అధికార పృథక్కరణ.

ఇ. సమాఖ్య విధానం.

19. మినర్వామిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1980) కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సమతుల్యత ఉండాలని తీర్పు చెప్పింది. రెండింటికి ప్రాధాన్యత ఉండాలని, ఒకదానిపై మరొకదానికి ఆధిక్యత ఉండదని సుప్రీంకోర్టు చెప్పింది. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమికహక్కులపై ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యత కల్పించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టినది. ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా ఆదేశిక సూత్రాలలో పొందుపరచిన ఆశయాలను సాధించాలని కోర్టు భావించినది.

20. వామన్‌రావ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1981) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే అంశాన్ని మరోసారి నొక్కి వక్కాణించింది. 1973 ఏప్రిల్ 24 తర్వాత జరిగే అన్ని రాజ్యాంగ సవరణలకు మౌలిక స్వరూపం, భావన వర్తిస్తుందని సుప్రీంకోర్టు చెప్పింది.

21. ఐ.ఆర్. కోయల్హో వర్సెస్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చిన చట్టాల రాజ్యాంగబద్ధతను న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చని పేర్కొన్నది.

22. రణధీర్‌సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1982) కేసులో సుప్రీంకోర్టు ''రాజ్యాంగంలో 39(డి) నిబంధన చెప్పిన'' ''సమాన పనికి సమాన వేతనం'' అమలు చేయాలని తీర్పు చెప్పింది. సమానవేతన హక్కును స్త్రీలకు వర్తింపజేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

23. విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ (1997) : ఒక సామాజిక కార్యకర్త 14, 19, 21 నిబంధనల కింద ఉద్యోగాలు చేస్తున్న మహిళల హక్కులను అమలు చేయాల్సిందిగాను, పురుషులతో సమానంగా తమకు హక్కులు కావాలని కోరుతున్న మహిళలకు తగు విధివిధానాలు రూపొందించాల్సిందిగా కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు పరిశీలించి, మహిళలకు వారు ఉద్యోగం, పనిచేస్తున్న ప్రదేశాలలో లైంగిక వేధింపులను నివారించడానికి మార్గదర్శక సూత్రాలను ప్రకటించింది.

24. డి.కె.యాదవ్ వర్సెస్ జెఎంఎ ఇండస్ట్రీస్ కేసు (1993)లో 39(ఎ) నిబంధన కింద పౌరులకు తగిన జీవనోపాధిని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని సుప్రీంకోర్టు పేర్కొంటూ, జీవనోపాధి హక్కులను 21వ నిబంధన కింద జీవించే హక్కులో భాగంగా గుర్తించింది.